# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం.24/2025 తేది. 11-11-2025

డియర్ కామ్రేడ్స్,

మన 3వ వేజ్ రివిజన్ గూర్చి యూనియన్లు మరియు మేనేజ్ మెంట్ మధ్య తేది. 08-10-2025న న్యూఢిల్లీలో అగ్రిమెంట్ జరిగింది. దాని తర్వాత మనం అనుకున్నంతగా పురోగతి జరుగుట లేదు. అగ్రిమెంట్ తర్వాత ముందుగా రెన్యుమరేషన్ కమిటికి వెళ్ళింది. ఆ తర్వాత బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ కమిటీకి పోవాలి. ఆ తర్వాత బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డు అప్రూ చేయాలి. ఆ తదుపరి బి.ఎస్.ఎన్.ఎల్. నుండి డి.ఓ.టికి వెళ్ళాల్సివుంది. కానీ కారణాలు ఏమైనా సరే అగ్రిమెంట్ కాపీ ఇంకా బి.ఎస్.ఎన్.ఎల్.లోనే వున్నది. దానిని ముందుకు తీసుకువెళ్ళడానికి యూనియన్లు చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ మనం సఫలీకృతం కావడం లేదు. ఏదేమైనా దీన్ని ముందుకు తీసుకువెళ్ళాలని తీవ్ర ప్రయత్నాలలో వున్నాము. దాన్ని గ్రహించాలి. అంతే కానీ సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను నమ్మవద్దని విజ్ఞప్తి.

2) బి.ఎస్.ఎన్.ఎల్.లో 10వ మెంబర్ షిప్ వెరిఫికేషన్‌పై ఇంకా ఏ నిర్ణయం జరగుట లేదు. ముందుగా మేనేజ్‌మెంట్ గుర్తింపు కలిగిన యూనియన్ల అభిప్రాయాన్ని 15 రోజుల్లో తెలియజేయాలని కోరింది. కానీ యూనియన్లు ఇంకొక 15 రోజుల గడువు కావాలని మేనేజ్‌మెంట్‌ను కోరింది, ఇది వాస్తవం. మనం డైరెక్టర్ హెచ్.ఆర్., సి.ఎం.డి. గారిని కలిసి అన్ని విషయాలు మాట్లాడాలనే ఆలోచనలో వున్నాము.

3) గత నెలలో తేది. 01-10-2025 నుండి ఐ.డి.ఎ. 6.2% ఎల్జిబులిటీ వచ్చిందని తెలిపారు. కానీ ఈ నెలలో డి.పి.ఇ. వారు 6.1%పై ఆర్డర్లు ఇచ్చారు. దీనికి కారణాలు తెలుపాలని మన కేంద్రయూనియన్ డి.పి.ఇ.ని కోరింది. అది తేలగానే వివరాలు తెలియజేయగలము.

4) తేది. 23-10-2025న హైదరాబాద్ జిల్లా 5వ వార్షిక సమావేశం ఆస్మాన్‌మహెల్‌లో కా॥ కె. కృష్ణం రాజు గారి అధ్యక్షతన ఘనంగా జరిగినవి. ఈ సమావేశాలకు కా॥ చందేశ్వర్ సింగ్, ప్రధాన కార్యదర్శి ఎన్.ఎఫ్.టి.ఇ. గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జెండా వందన కార్యక్రమం తర్వాత సమావేశం ప్రారంభమైనది. ముందుగా కా॥ ఇస్లాం అహ్మద్ గారికి ఘన నివాళులు అర్పించారు. ఆ తర్వాత కా॥ వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శి గారు వార్షిక నివేదిక మరియు జమా-ఖర్చుల నివేదికను సభ ఆమోదానికి ఉంచగా, సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. కా॥ సి. సింగ్ గారు ఆల్ ఇండియాలో వున్న సమస్యలపై సవివరంగా తెలియజేశారు. ఈ సమావేశాలకు సుమారు 100 మంది ప్రతినిధులు హాజరైనారు. సర్కిల్ కార్యదర్శి, అధ్యక్షులు, సర్కిల్ కార్యవర్గ సభ్యులు మరియు అన్ని బ్రాంచీల నుండి సభ్యులు సమావేశాలకు హాజరు కావడం విశేషం. శ్రీ ఎం. విజయ్ కుమార్, పి.జి.ఎం.టి.డి. గారు, శ్రీ చంద్రమౌళి, జి.యం.హెచ్.ఆర్. గారు మరియు శ్రీమతి రాణి ఎ.జి.ఎం. అడ్మిన్ గారు ఈ సమావేశాలకు హాజరైనారు. హైదరాబాద్ జిల్లా నాయకులు వచ్చిన అతిథులను శాల్వాలతో సత్కరించారు. వీరే కాకుండా కా॥ టి. దుర్గారావు జిల్లా కార్యదర్శి, ఖమ్మం మరియు కా॥ సి. ఆంజనేయులు,

జిల్లా కార్యదర్శి సేవా బి.ఎస్.ఎన్.ఎల్. గారు కూడా హాజరై సందేశాన్ని ఇచ్చారు. భోజన విరామం తర్వాత సర్కిల్ కార్యదర్శి గారు 3వ వేజ్ రివిజన్ యొక్క పరిస్థితిని సవివరంగా వివరించారు. ఆ తర్వాత కా॥ టి. దుర్గారావు గారు, కా॥ పీర్ సాహెబ్ టి.టి. గారిని జి.ఎస్.గారి చేతుల మీదుగా సన్మానించారు. ఎందుకంటే వారు తేది. 31-10-2025న పదవీ విరమణ చేయబోతున్నారు. సర్కిల్ యూనియన్ వారికి అభినందనలు తెలియజేసింది. ఆ తరువాత 2025 - 26 సం॥నికి ఎన్నిక జరగగా కా॥ కె. కృష్ణం రాజు గారు, జిల్లా అధ్యక్షులుగా, కా॥ వి.కె. ముత్తు గారు, జిల్లా కార్యదర్శిగా, కా॥ జె. లక్ష్మయ్య గారు, జిల్లా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కా॥ లక్ష్మయ్య గారి వందన సమర్పణతో సమావేశాలు ముగిసినవి.

5) తేది. 24-10-2025న సర్కిల్ ఆఫీస్ జిల్లా కార్యవర్గ సమావేశము కా॥ జి.కె. హనుమంతరావు గారి అధ్యక్షతన జరిగినవి. కా॥ గీత జిల్లా కార్యదర్శి గారు మాట్లాడుతూ సమావేశాన్ని ఎందుకు జరిపామో తెలియజేశారు. ఈ సమావేశంలో సీనియర్ కామ్రేడ్ కె. శివయ్య గారు తేది. 31-10-2025న పదవీ విరమణ చేస్తున్న సందర్భములో వారిని ఘనంగా శాలువ, మెమోంటో, పూల మాలతో సత్కరించారు. ఈ సమావేశాలకు సర్కిల్ కార్యదర్శి గారు హాజరై 3వ వేజ్ రివిజన్ జరుగుచున్న పరిస్థితి గూర్చి సవివరంగా తెలియజేశారు. మరియు కా॥ కె. శివయ్య డ్రైవర్ గారు ఎన్.ఎఫ్.టి.ఇ. యూనియన్‌కు చేసిన సేవల గూర్చి తెలియజేశారు. మరియు ఆయన ఒక నిబద్ధత గల కామ్రేడ్‌గా అభివర్ణించారు. వారు సర్వీసు మొత్తంలో అందరి అధికారుల మన్ననలు పొందారని కొనియాడారు. ఈ సమావేశాలకు కా॥ బాలరాజు, సర్కిల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మరియు కా॥ కృష్ణారెడ్డి, ఎ.సి.ఎస్. గార్లు కూడా హాజరైనారు. కా॥ జి.కె. హనుమంతరావు గారి వందన సమర్పణతో సమావేశం ముగిసినది.

7) ట్రాన్స్‌ఫర్ పాలసీ గత రెండు నెలల నుండి సి.ఎం.డి. గారి అనుమతి గురించి వేచియున్నది, గ్రహించాలి.

8) మన రాష్ట్రంలో 3 జిల్లాలలో వార్షిక సమావేశాలు జరపాలని విజ్ఞప్తి చేసినా, పట్టి పట్టనట్లుగా వుంటున్నారు. ఇది మంచి పరిణామం కాదు. కావున నిర్ణీత సమయంలో కాన్ఫరెన్సులు పెట్టాలని కోరుచున్నాను.

9) ఎన్.ఎఫ్.పి.టి.ఇ. (ఎన్.ఎఫ్.టి.ఇ) ఆవిర్భవించి 24-11-2025 నాటికి 71 సం॥లు దాటి 72 సం॥లోకి వస్తున్నాము. కావున 24-11-2025న అన్ని జిల్లా కేంద్రాలలో మన ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను ఎగురవేసి మనం సాధించిన విజయాలన్నీ కూడా మరొక సారి అందరికి తెలియజేయాలని విజ్ఞప్తి చేయుచున్నాను.

10) 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు సర్కిల్ యూనియన్ ప్రింట్ చేసి అన్ని జిల్లాలకు డిసెంబర్ మొదటి వారంలో పంపించగలము.

**విప్లవాభివందనములతో...**

భవదీయుడు,

(సంతకం)

**(కా॥ ఎ. రాజమౌళి)**
సర్కిల్ కార్యదర్శి,
ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ